ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P. UNITED TEACHERS' FEDERATION
Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn, Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council vide G.O.Ms.No.287, G.A.D. Dt.9.7.1997
(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)
Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad-29, Ph: 040-27677242. email:aputf2000@yahoo.com, Website: aputf.org

President : N. NARAYANA 9490300577
General Secretary : I. VENKATESWARA RAO 9490300570

| Honry.President | Associate President | Associate President | Treasurer | Secretary & Chief Editor |
|---|---|---|---|---|
| Ch. Subhash Chandra Bose | P. Babu Reddy | M. Samyukta | P. Manik Reddy | Ch. Ravi |


Lr. No. Date. 27.12.2011

**శ్రీయుత ముఖ్యకార్యదర్శి గారికి,**
గిరిజన సంక్షేమ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాద్.

**ఆర్యా!**

**విషయం :** గిరిజన సంక్షేమం – విద్య–గిరిజన సంక్షేమ శాఖ యాజమాన్యంలోని పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరుతూ 2012 జనవరి 6న సిటిడబ్ల్యు కార్యాలయం (సంక్షేమ భవన్) హైదరాబాద్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా – నోటీసు సమర్పించుట గురించి.

**సూచిక :**
1. యుటియఫ్ ప్రాతినిధ్యం లేఖ తేది. 15.06.2010
2. యుటియఫ్ రాష్ట్ర ధర్నా నోటీసు లేఖ నం. 128–1/2010, తేది. 27.12.2010.
3. సిటిడబ్ల్యు లేఖ కె2/006/11, తేది. 07.01.2011.
4. జి.ఓ.నం. 276 ఆర్థిక, తేది. 09.08.2010.
5. జి.ఓ.నం. 23 సాంఘిక సంక్షేమం, తేది. 01.04.2011.
6. జి.ఓ.నం. 45 సాంఘిక సంక్షేమం, తేది. 28.06.2011.
7. ఐటిడిఏ కేంద్రాలలో యుటియఫ్ ధర్నాల సందర్భంగా నోటీసు తేది. 19.07.2011.
8. గౌ॥ ఏపిఏటి ఉత్తర్వులు ఓ.ఏ.నం.................... తేది. 28.11.2011
9. యుటియఫ్ ప్రాతినిధ్యం తేది. 09.12.2011.

***

పై విషయానుసారంగా గిరిజన సంక్షేమశాఖ యాజమాన్యంలోని పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన సమస్యలు పరిష్కారించాలని లోగడ పలుమార్లు ప్రాతినిధ్యాలు నిర్వహించాము. దశలవారీ ఆందోళనా కార్యక్రమాలను కూడా నిర్వహించాము. అయినా ఫలితం లేకున్నది.

సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు 2151 నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరై 16 నెలలు గడిచినవి. ఎంతోకాలంగా ఎదురు చూసిన ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనల ఉత్తర్వులు విడుదలై 7 నెలలు గడిచినవి. స్పెషల్ డిఎస్‌సి నిర్వహించి 750 మంది నూతన ఉపాధ్యాయులను నియమించారు. కానీ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు పదోన్నతులు మాత్రం ఇవ్వలేదు. అర్హతగల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించనందున ఆ ఉపాధ్యాయులకు సర్వీసుపరంగా నష్టం జరగడమేకాక, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరక గిరిజన విద్యార్థులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు.

ఇన్ సర్వీస్ ప్రమోషన్లు ఇచ్చినందువలన దిగువ క్యాడర్‌లో ఏర్పడే 1401 ఖాళీలు డిఎస్‌సి ద్వారా భర్తీ చేయవలసి వుంటుంది. ఆ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించినప్పటికీ ఇన్ సర్వీసు ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించకపోవడం వల్ల నియామక ప్రక్రియ కూడా చేపట్టలేకపోతున్నారు. అందువల్ల గిరిజన నిరుద్యోగులకూ నష్టం జరుగుచున్నది.

Contd.....2

పదోన్నతులలో రిజర్వేషన్ల విషయమై నెలకొన్న వివాదమే పదోన్నతుల జాప్యానికి కారణంగా ఇంతకాలం అధికారులు చెప్పారు. గౌ॥ ఏపిఏటి ఈ వివాదాన్ని పరిష్కరిస్తూ తేది. 28.11.2011నాడు తుది తీర్పును వెలువరించింది. అయినప్పటికీ నెలరోజులుగా ప్రమోషన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరుగుతున్నది.

గిరిజన ఉపాధ్యాయులకు అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు, ఉన్నత చదువులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతి సౌకర్యాలు కొరత తీర్చటంలో సైతం వైఫల్యం ఉన్నది.

పై సమస్యలతోపాటు గిరిజన పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమశాఖ యాజమాన్యంలోని ఉపాధ్యాయులు జూలై 28, 29 తేదీలలో అన్ని ఐటిడిఏ కార్యాలయాల ఎదుట ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. సమస్యల పరిష్కారంలో పురోగతి లేనందున వాటిని మరొకమారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుగాను **2012 జనవరి 6న హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ కమీషనర్ కార్యాలయం (సంక్షేమ భవన్) వద్ద ధర్నా నిర్వమించనున్నాము.**

**తక్షణమే పరిష్కరించాల్సిన ముఖ్యమైన సమస్యలు :**

1. గిరిజన సంక్షేమ పాఠశాలలకు జి.ఓ. 276 ద్వారా ఏడాది క్రితమే మంజూరై ఖాళీగా ఉన్న హెడ్మాష్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కేడర్ సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు యివ్వాలి.
2. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఖాళీగా వున్న అన్ని పోస్టులను మరియు ప్రమోషన్లు యివ్వటం ద్వారా వచ్చే ఖాళీలను కూడా కలిపి మొత్తం పోస్టులకు స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలి.
3. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సిఆర్‌టి)లలో అర్హతలుగల వారికి స్పెషల్ డిఎస్‌సిలో ప్రాధాన్యత యివ్వాలి.
4. సిఆర్‌టీల జీతాలు జి.ఓ.3 ప్రకారం టైమ్ స్కేల్‌లోని ప్రారంభ వేతనంతో పాటు అలవెన్స్‌లు కలిపి చెల్లించాలి.
5. ప్రభుత్వ, పంచాయితీరాజ్ టీచర్లతో సమానంగా అప్రెంటిస్ సర్వీస్ చేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.
6. ఎంఇఓ, డిప్యూటీ డిఇఓ, డైట్ లెక్చరర్, జెఎల్ తదితర గెజిటెడ్ పోస్టులలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులక ప్రమోషన్ అవకాశం కల్పించాలి.
7. ఉన్నత చదువులు చదివే గిరిజన ఉపాధ్యాయులకు రెండోసారి కూడా ఆన్‌డ్యూటీ సదుపాయం కల్పించాలి.
8. ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ తదితర పథకాలన్నీ గిరిజన పాఠశాలలకు వర్తింప చేసి మౌలిక వసతి సౌకర్యాలను అభివృద్ధి చేయాలి.
9. వివిధ ఐటిడిఏల పరిధిలోని పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి.
10. రాష్ట్ర మరియు జిల్లా స్థాయిల్లో డిపార్ట్‌మెంటల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలను తరచుగా నిర్వహించాలి.

భవదీయులు

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి